మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 22.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 227 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


అష్టమి

బుధవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-06. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి పగలు 3-18 వరకు. నక్షత్రం: స్వాతి రాత్రి 2-33 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 12-27 నుంచి పగలు 1-52 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-05 నుంచి పగలు 12-50 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-40 నుంచి సాయంత్రం 6-28 వరకు.

## జన్మతః పౌరసత్వం రద్దు



- తొలిరోజే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కఠిన నిర్ణయం
- లక్షలాది ఎన్నారైలపై ప్రభావం
- 150 ఏండ్ల విధానానికి స్వస్తి

› 11

## మార్కెట్‌కు ట్రంప్ సెగ



- మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు
- భారీ నష్టాల్లో దేశీయ సూచీలు
- సెన్సెక్స్ 1,235, నిఫ్టీ 320 పాయింట్లు డౌన్

› 8

**కోతలు ఎగవేతలపై నిలదీత**

యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం మెహర్‌నగర్‌లో మంగళవారం జరిగిన గ్రామసభలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌ను నిలదీస్తున్న మహిళలు






# సర్కారుపై పోరు

# దద్దరిల్లె ఊరు

## గ్రామసభల్లో పెల్లుబికిన జనాగ్రహం

### గ్రామ సభల్లో ప్రజలు సంధించిన ప్రశ్నలు

- అర్హులను వదిలేసి కాంగ్రెస్ నాయకులు చెప్పినవారినే ఎందుకు ఎంపిక చేసిండ్రు?
- ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకున్నంక.. ఇప్పుడు గ్రామసభల్లో మళ్లీ ఎందుకు?
- ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం ప్రత్యేకంగా తీసుకున్న దరఖాస్తులు ఏమైనయ్?
- అసలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు ఎప్పుడు తీసుకున్నరు? ఏ లెక్కన ఎంపిక చేసిండ్రు?
- గుంట భూమి, ఆస్తిపాస్తులు లేకున్నా ఈ ప్రభుత్వ పథకాలు మాకెందుకు వర్తించవు?
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే లబ్ధిదారులా? మాలాంటోళ్ల గతి ఏం గావాలె?
- గ్యారెంటీలు ఏమైనయ్? పెంచిన పింఛన్లు ఇంకెప్ప డిస్తరు? తులం బంగారం ఏడబోయింది? రైతుభరోసా ఎందుకిస్తలేరు? రుణమాఫీ ఏది? మహాలక్ష్మి పైసలేవి? ఇందిరమ్మ ఇండ్లు ఎవరికిస్తున్నరు?
- ఉత్తుత్తి సర్వేలు చేసి ఎందుకు మోసం చేస్తున్నరు?



నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్‌లో రైతుభరోసాపై ప్రశ్నించిన రైతును బయటకు నెట్టివేస్తున్న పోలీస్

- కాంగ్రెస్ సర్కారును ఎక్కడికక్కడ ఏకిపారేసిన ప్రజలు
- రేషన్‌కార్డులు, ఇండ్ల లబ్ధిదార్ల ఎంపికపై మండిపాటు
- అధికారుల అడ్డగింత.. ఎమ్మెల్యేలు, నాయకుల నిలదీత
- ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయంటూ ఫైర్
- అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంపై ఆగ్రహం
- కాంగ్రెస్ కార్యకర్తలకు ఎట్లా ఇచ్చారని ప్రశ్నల వర్షం
- అనేకచోట్ల లబ్ధిదారుల జాబితా రీసర్వే కోసం పట్టు
- సమాధానం చెప్పలేక తల పట్టుకున్న అధికారులు
- పోలీసు పహారాలో సభలు.. ప్రశ్నించేవారిపై జులుం
- ఆందోళనలతో అర్ధాంతరంగా గ్రామసభల ముగింపు

కాంగ్రెస్ గ్యారెంటీల పుట్ట పగిలింది. అలవిగాని హామీలిచ్చి.. ఆనక వాటిని ఎగ్గొట్టి.. అమలు చేస్తున్న కొద్దిపాటి పథకాల్లోనూ కోతలు, కొర్రీలు పెడుతున్న రేవంత్ సర్కారు తీరుపై జనాగ్రహం పెల్లుబికింది. గ్యారెంటీలపై ఎవరిని అడగాలో తెలియక ఇన్నాళ్లు వేచిచూసిన జనం.. గ్రామ సభల్లో తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామసభల సాక్షిగా అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. లబ్ధిదారుల జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలను ఎక్కడికక్కడ నిలదీశారు.

హైదరాబాద్, జనవరి 21 (నమస్తేతెలంగాణ) : మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు మూడు వేల పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించగా, అన్నిచోట్లా సర్కారుపై ప్రజలు తిరగబడ్డారు. చాలచోట్ల ప్రజల నిలదీతలు, ఆందోళనలు, నిరసనలతో సభలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ముందస్తు సమాచారం లేక వెలవెలబోయాయి. దాదాపు అన్నిచోట్లా పోలీసులను మోహరించి ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ సభలను మమ అనిపించడం కనిపించింది. అర్హులను వదిలేసి కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారినే పథకాలకు ఎంపిక చేశారని, ఇందిరమ్మ ఇండ్లకు ఒకే ఇంటి నుంచి ఇద్దరు, ముగ్గుర్ని ఎంపిక చేశారని, లేనివాళ్లను వదిలి ఉన్నోళ్లకే లబ్ధికలిగేలా జాబితాలు తయారు చేశారని అధికారులను, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, పార్టీ నాయకులను › 4వ పేజీలో

### గ్రామసభలు ఉత్తవే!

- ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు నేను టిక్కు కొట్టినోళ్లకే వస్తయ్
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి వ్యాఖ్యలు.. వీడియో వైరల్

### ఎమ్మెల్యేలకూ తప్పని నిరసన సెగ

- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని నిలదీసిన జనం
- మధ్యలోనే సభ నుంచి వెళ్లిపోయిన ఎమ్మెల్యే
- సొంతూర్లో ఎమ్మెల్యే మురళీనాయక్‌పై ఫైర్
- జాబితాలో అనర్హులపై సోమలతండా ఆగ్రహం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లిపై ప్రశ్నల వర్షం
- రుణమాఫీ, రైతుభరోసాపై రెండుచోట్ల నిలదీత

### లిస్టులో ఉన్నా వచ్చినట్టు కాదు..

- వందల పేర్లల్లో ఒక పేరు పోతే పోవచ్చు
- గ్రామసభలో ఆర్‌ఐ నిర్లక్ష్యపు సమాధానం

### ఎక్కువ మాట్లాడితే లోపలేస్తం

- రంగారెడ్డి జిల్లా గ్రామసభలో ఓ ఎస్సై బెదిరింపులు
- ప్రశ్నించిన యువకుడితో దురుసు ప్రవర్తన
- వీడియోతీస్తున్న విలేకరిపైనా దాడికి యత్నం

### పాలన గాలికొదిలి..!

- విదేశాల్లో సీఎం రేవంత్, మంత్రి దుద్దిళ్ల
- కర్ణాటక పర్యటనలో మిగతా మంత్రులు
- ప్రభుత్వ పెద్దలు లేకుండానే గ్రామసభలు
- కాంగ్రెస్ సర్కారు తీరుపై విమర్శల వెల్లువ

### వలస పోతే ఇల్లు లేనట్టే?

- లబ్ధిదారుల ఎంపికలో ఆధార్ కార్డు కీలకం
- ఇందిరమ్మ దరఖాస్తుల మూడంచల వడపోత

### కొత్త కార్డులు 6.6 లక్షలే!

- కులగణన ఆధారంగానే రేషన్ కార్డుల జారీ
- గ్రామసభ దరఖాస్తులవి ఇప్పట్లో లేనట్టే!
- 10 లక్షల కొత్తకార్డులిస్తామన్న మంత్రి ఉత్తమ్
- స్మార్ట్‌కార్డుల జారీపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

### అరకొరగా ఆత్మీయ భరోసా!

- నాడు ప్రగల్భాలు.. నేడు అడ్డగోలు కోతలు
- ప్రతి ఉపాధి కూలీకి ఇస్తామని రేవంత్ హామీ
- ఇప్పుడు 6 లక్షలమందే అర్హులంటున్న సీతక్క
- సర్కారు తీరుపై మండిపడుతున్న కూలీలు

### కేసు మీద కేసు పెట్టి.. రైతులపై పగబట్టి..!

**66 రోజులు జైలులో మగ్గిన లగచర్ల రైతులు**

- నలుగురు బాధితులకు తాజాగా బెయిల్ మంజూరు
- ఈ నెల 8వ తేదీనే బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- విడుదలైన వెంటనే మరో కేసులో రైతుల అరెస్టు
- తిరిగి పన్నెండు రోజులపాటు జైలులోనే గడిపిన రైతులు
- తాజాగా హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో నేడు విడుదల

› 7

# నల్లగొండలో గూండాగిరీ

## బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్లపై కాంగ్రెస్ దాడి

- కుర్చీలు విసిరేసి మరీ వీరంగం.. సొమ్మసిల్లిన భూపాల్‌రెడ్డి
- పక్కా పథకం ప్రకారమే దాడి.. మున్సిపల్ చైర్మన్ డైరెక్షన్‌లోనే
- పోలీసుల ప్రేక్షకపాత్ర.. ఉల్టా బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు
- కంచర్లను, ఇతర నేతలను నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు
- ఫోన్ చేసి పరామర్శించిన కేటీఆర్.. కాంగ్రెస్ దాడిపై ఆగ్రహం

నల్లగొండ ప్రతినిధి, జనవరి 21 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ నేతలు మరోసారి రెచ్చిపోయారు. భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనను మరువకముందే మరోసారి ఆ పార్టీ నేతలు గూండాగిరీకి దిగారు. నల్లగొండ మున్సిపల్ కార్యాలయం వేదికగా కాంగ్రెస్ నేతలు వీరంగం సృష్టించారు. పక్కా పథకం ప్రకారం.. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై పోలీసుల సమక్షంలోనే దాడి చేశారు. నల్లగొండ పట్టణంలో మంగళవారం జరగాల్సిన కేటీఆర్ రైతు మహాధర్నా సందర్భంగా కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో › 2వ పేజీలో



దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలేసి.. గాయపడిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు



### గులాబీజెండా చూస్తేనే వణుకుతున్నరు

- ఆ ఫోబియాతోనే దాడులు
- సోయి తప్పిన కోమటిరెడ్డి ఆదేశాలతోనే అరెస్టులు
- కాంగ్రెస్ దాడిపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫైర్



ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత చలపతి



చలపతి (ఫైల్)

# 14 మంది నక్సల్స్ మృతి

## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లో భీకర ఎన్‌కౌంటర్

- మృతుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత చలపతి.. ఆయనపై కోటి రూపాయల రివార్డు
- దండకారణ్యాన్ని జల్లెడ పడుతూ ఆపరేషన్ 'కగార్'.. 21 రోజుల్లో 40 మందికి పైగా మృతి
- నక్సల్ విముక్త భారత్ దిశగా ఇది కీలక విజయం: కేంద్ర హోం మంత్రి అమిత్ షా

› 11

## హైదరాబాద్ తాగునీటిపై ఏపీ కొర్రీ!

› 10



- సుంకిశాలను నిలిపివేయాలంటూ కృష్ణాబోర్డుకు లేఖ
- అనుమతులు లేకుండా పనులు చేపట్టారని ఆరోపణ
- ఉమ్మడిరాష్ట్రంలోనే సుంకిశాల నిర్మాణానికి ప్రణాళిక
- కోట్ల విజయభాస్కర్‌రెడ్డి హయాంలోనే భూసేకరణ
- దానికి బదులు మాధవరెడ్డి ప్రాజెక్టు చేపట్టిన బాబు
- కేసీఆర్ హయాంలోనే సుంకిశాల 80 శాతం పూర్తి
- నేడు ఏపీ సీఎం హోదాలో మళ్లీ బాబు మోకాలడ్డు








